నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | మే17 , 2024 | www.navatelangana.com

కోర్టు కేసులో ఉన్న స్థలంలో కట్టడాలు నిలిపివేయాలి

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల కేంద్రంలో కోర్టు కేసులో ఉన్న ఉద్యోగుల భవన స్థలంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను నిలిపివేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు గేర నర్సింహ, గాదెపాక రామచంద్రం సిలువేరు నారాయణ గురువారం ఆ భవన స్థలం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అంబేద్కర్ చౌరస్తాలో గల ఆల్ ఎంప్లాయిస్ భవన స్థలంలో అక్రమ కట్టడాలను చేపడుతున్న వారి పైన చర్యలు తీసుకోవాలని, ఆ భవన స్థలం కోర్టు పరిధిలో ఉందని ఆ స్థలానికి సంబంధించి తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని అన్ని ఆధారాలు కోర్టుకు సమర్పించడం జరిగిందని తెలిపారు. కోర్టు తీర్పు వచ్చేంతవరకు కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

20 న పంచాయతీ కార్యదర్శి పై విచారణ

నవతెలంగాణ-చండూరు

అక్రమ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి పై ఈ నెల 20 వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విచారణ నిర్వహించనున్నట్లు డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం ఇడికూడ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్యదర్శి గతంలో చండూరు గ్రామ పంచాయతీకి సంబంధించి ఖాళీ ఇంటి స్థలాలకు,పాత తేదీలల్లో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారని దీనిపై విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహిస్తున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. కాబట్టి ఈ విచారణకు తగు రికార్డుయుక్తముగా హాజరుకావలిసిందిగా కార్యదర్శిని ఆదేశిస్తూనే,తగు ఆధారాలతో విచారణకు రావాలని పిర్యాదుదారుని కోరారు.

నలుగురిలో.. పైచేయి ఎవరిది..!

రాజకీయాల్లో ఆసక్తికరంగా
ఎమ్మెల్సీ బైపోల్...!!
కారు, కమలం, మధ్యలో ఉద్యమకారుడు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు ముగిసిపోవడంతో ఇప్పుడు అందరి దృష్టి మరో ఉపఎన్నికపై పడింది. ఈనెల 27న జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల బైపోల్‌పై పార్టీలు ఫోకస్ పెంచాయి. ఇంతకాలం ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. బరిలో కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ తరఫున ఏనుగుల రాకేశ్‌రెడ్డి పోటీలో ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా ఉద్యమకారుడు, నిరుద్యోగుల తరపున పోరాటాలు నడిపిన అశోక్ కూడా బరిలో నిలవడంతో ఈ పోరు రసవత్తరంగా మారుతోంది. దీంతో ఇక్కడ ఓటు హక్కు వినియోగించుకోనున్న 4.63 లక్షల మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరికి పట్టం కట్టబోతున్నారు? అంతిమంగా గెలిచి నిలిచేదెవరు? అనేది ఉత్కంఠగా మారింది. నామినేషన్ల ఉపసంహరణకు నిన్నటితో గడువు ముగిసింది. మొత్తం 11 మంది అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడంతో అంతిమంగా 52 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ప్రధాన పార్టీల మధ్యే పోరు జరిగే అవకాశాలున్నాయనే టాక్ వినిపిస్తోంది.

'తీన్మార్' దూకుడు...

గతంలో రెండుసార్లు ఇదే స్థానం నుంచి ఎమ్మెల్సీగా పోటీకి దిగిన తీన్మాన్ మల్లన్నపై కాంగ్రెస్ అధిష్టానం విశ్వాసం ఉంచింది. అధిష్టానం తనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నాటి నుంచే మల్లన్న ఈ సెగ్మెంట్‌లో తనదైన రీతిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. తన ఆస్తులను ప్రభుత్వానికే ధారాదత్తం చేస్తున్నట్లు చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన మల్లన్న 1.49 లక్షల ఓట్లు సాధించి స్వల్ప ఓట్ల తేడాతో రెండో స్థానంలో నిలిచారు. అయితే గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం, ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత పక్షాన నిలవడం, తన మాటతీరు వల్ల మల్లన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింతగా చేరువ కాగలిగారు.

రేసులో అతడే ముందంజ..?

ఈసారి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండటం, నిరుద్యోగులు, యువత తనకు అండగా నిలుస్తారనే ధీమాతో గెలుపై మల్లన్న విశ్వాసంతో ఉన్నారు. గతంలో ఎలాగైతే నిరుద్యోగుల తరపున పోరాటం చేశానో తాను గెలిచాక కూడా నిరుద్యోగుల గొంతుకగా ఉంటానని చెబుతూ యువతను మరింతగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు ఈ మూడు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే అధికంగా ఉండటంతో ఈసారి మల్లన్న గెలుపు రేస్‌లో ముందు వరుసలో ఉన్నారనే టాక్ వినిపిస్తోంది.

కారు, కమలం, మధ్యలో ఉద్యమకారుడు...

సిట్టింగ్ స్థానం కావడంతో ఎలాగైనా గెలిచి తమ పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుండగా ఈ స్థానం నుంచి గెలిచి బోణీ కొట్టాలని బీజేపీ అధిష్టానం పావులు కదుపుతోంది. మరోవైపు విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్న ఉద్యమకారుడు, 'అశోక అకాడమీ' చైర్మన్ అశోక్ సర్ సైతం బరిలో ఉండటంతో పోటీ రసవత్తరంగా మారనుంది. అశోక్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతోపాటు రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 46, టెట్, మెగా డీఎస్సీ, గురుకులాలలో అన్ని పోస్టుల భర్తీ, నోటిఫికేషన్ల విషయంలో నిరాహార దీక్ష చేసి చర్చగా మారారు. ఈ క్రమంలో తన శిష్యులు, మిత్రుల ద్వారా అశోక్ సైతం క్యాంపెయినింగ్ ప్రారంభించి ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో టగ్ ఆఫ్ వార్‌గా మారుతున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో గ్రాడ్యుయేట్ ఓటర్ల తీర్పుపై ఉత్కంఠ నెలకొన్నది.

ర్యాలీలకు అనుమతి తీసుకోవాలి

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని ఎస్పీ చందనా దీప్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని తెలిపారు.. అభ్యర్థులు వారి ప్రచారంలో కులం, మతం, ఎదుటి వ్యక్తులను దూషించడం, ప్రార్థనా స్థలాలలో ప్రచారం వంటివి చేయకూడదని ,ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని పేర్కొన్నారు.ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం, హెూర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దనిపేర్కొన్నారు.. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టరాదని అన్నారు.ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే సి- విజిల్ ద్వారా అప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.

పట్టభద్రుల ఎన్నికలకు 28 పోలింగ్ స్టేషన్లు

- ఆర్డీఓ శ్రీనివాసరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 27న జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా 8 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి -2, వేములపల్లి-1, మిర్యాలగూడ -13, దామరచర్ల-2, అడవిదేవులపల్లి- 1, నిడమనూరు -2,, త్రిపురారం -2, తిరుమలగిరి(సాగర్)-2, హాలియా -2, పెద్దవూర-2 స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 15,168 మంది పురుష ఓటర్లు కాగా 8,448 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. మొత్తం 24,211 ఓట్లు ఉన్నాయి. ఈనెల 27 న జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఎన్నికకు ఎన్నికల పరిశీలకులుగా రాహుల్ బొజ్జ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- ఎమ్మెల్యే నేనీవత్ బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ



నల్లగొండ, వరంగల్, ఖమ్మం, పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం స్థానిక పిపిఆర్ కన్వెన్షన్ హాల్లో పట్టభద్రుల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తో కలసి మాట్లాడారు.తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.రాజ్యాంగాన్ని నాశనం చేయాలని, గిరిజనులు, దళితులు,వెనుకబడిన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కోరుకుంటుంది అని ఆరోపించారు. బీజేపీ గెలిస్తే ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటీకరించడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల అత్యంత కీలకమైన దన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో అట్టడుగు వర్గాలకు అవకాశాలు దక్కింది అంటే రిజర్వేషన్ల వల్లనే అన్నారు. పదేండ్లుగా పడావుపడ్డ ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులను తిరిగి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ,జిల్లా నాయకులు గుత్త అమిత్ రడ్డి, జాలి నరసింహారెడ్డి ,సిరాజ్ ఖాన్, పల్లా నరసింహారెడ్డి ,డాక్టర్ వేణుధర్ రెడ్డి, వివిధ మండలాల పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, , కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్‌ను సందర్శించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ గురువారం నాగార్జునసాగర్ ను సందర్శించారు. నాగార్జునసాగర్ అతిథిగృహానికి చేరుకున్న వీరిని నాగార్జునసాగర్ డ్యామ్ ఇరిగేషన్ అధికారులు పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డ్యామ్ అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర నీటిపారుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ నాగార్జునసాగర్ డ్యాం, క్రస్ట్ గేట్లు,ప్రస్తుత నీటి నిలువ, గ్యాలరీ,జలవిద్యుత్ కేంద్రాన్ని ,పిల్లర్ వద్ద గల పార్కులో ఏర్పాటు చేసిన నాగార్జునసాగర్ మోడల్ డ్యామ్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్‌రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం నల్లగొండ ,వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించాలని ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలంటే ప్రశ్నించే రాకేష్ రెడ్డి లాంటి ఉత్సాహవంతుడు, విద్యావంతుడిని శాసనమండలికి ఎన్నుకోవాలని కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి..బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ , మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారన్నారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రాకేష్ రెడ్డి అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి వచ్చారన్నారు. ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మెన్ రెగటి మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, రమావత్ దస్రు నాయక్, లోకసాని తిరుపతయ్య, గాజుల ఆంజనేయులు, నట్వ గిరిధర్, కేసని లింగా రెడ్డి,బొయపల్లి శ్రీనివాస్ గౌడ్, రాజు, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

వీధుల్లో పారుతున్న మురుగు నీరు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి రైస్ మిల్లు కు వెళ్లే దారిలో దళిత కాలనీలో డ్రైనేజీ నీరు పొంగి వీధుల్లో ప్రవహిస్తుంది. ఇదే విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి కి విన్నవించిన నామమాత్రపు చర్యలు తీసుకుంటూ మామా అనిపిస్తున్న పరిస్థితి ఉంది. డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తీసి పక్కనే వేస్తున్నారు. తీసిన పూడికను వారం రోజుల వరకు తొలగించకపోవడంతో అక్కడ ఉన్న పూడిక తో పాటు బాటిల్స్ తదితరాలు తిరిగి డ్రైనేజీలో పేరుకుపోయి యధావిధి పరిస్థితిని తలపిస్తుంది. గత ఆరు నెలల కాలం నుండి పంచాయతీ అధికారులకు వివరించినా కూడా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వాటర్ వీధుల్లో ప్రవహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపుకోసం పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు

నవతెలంగాణ-నాంపల్లి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిఎండి జాహంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి, గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకి పార్టీ నాయకులకి వివిధ వర్గాల ప్రజలకి యువకులకి అందరికీ ప్రతి ఒక్కరికి నాంపల్లి ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అహర్నిశలు గెలుపుని కాంక్షిస్తూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఎండని సైతం లెక్కచేయకుండా పనిచేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ,మహిళలకు సానుభూతిపరులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

కులగణన చేసిన తర్వాతే ... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీసీలకు రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ కోరారు. గురువారం స్థానికంగా బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వాలు బీసీలకు స్థానిక సంస్థలో ఉన్నటువంటి ఎన్నికల రిజర్వేషన్లు తగ్గిస్తేనే బీసీ లందరూ ఆ ప్రభుత్వాల పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కృషి చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు కులగనన జరిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 23 శాతం నుండి 42 శాతానికి రిజర్వేషన్లు పెంచుతామని పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే రాష్ట్రప్రభుత్వం నడుచుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీరిజర్వేషన్లపై సమీక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సురేష్,నరేష్,రాజు పాల్గొన్నారు .

160 ట్రిప్పుల ఇసుక సీజ్

- ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు : ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని తక్కెలపాడు గ్రామంలో అక్రమంగా నిర్వహించిన సుమారు 8 నుంచి 10 దంపులను 160 ట్రిప్పుల ఇసుకను గురువారం ఆర్డిఓ శ్రీనివాసరావు సీజ్ చేశారు అక్రమంగా ఇసుక నిల్వ ఉంచాలని అందిన సమాచారం మేరకు మైనింగ్ ఏడి జోసెఫ్, తాసిల్దార్ హరిబాబు తో కలిసి దంపులను పరిశీలించారు. అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచాలని నిర్ధారించి అట్టి ఇసుకను సీజ్ చేశారు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైన ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచిన తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, ఆర్ఐ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శిగా పోతుగంటి కాశి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎం సిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శిగా పోతుగంటి కాశిని ఎన్నుకున్నారు గురువారం ఆ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా సమావేశం మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థి వస్కుల మట్టన్న కోసం అహర్నిశలు కృషి చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ నిర్మాణం భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ నెల 24, 25 తేదీలలో ఎం సీపీఐయూ తెలంగాణ రాష్ట్ర క్లాసులను యాద్గార్ పల్లిలోని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్లాసులను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య, సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్ కె నజీర్, నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, చంద్రకళ, కిరణ్, భరత్ పాల్గొన్నారు.



ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే తిప్పన

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అందించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు బీఆర్ఎస్ అధ్వర్యంలో పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వంద రోజుల్లో రూ.2లక్షల రుణమాఫీ, రైతుబంధు రూ.15వేలకు పెంపు, వరి ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి వానాకాలం నాటికి సన్నరకం ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే నన్నారు. వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్‌చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాంనాయక్, పెండ్యాల పద్మ, అమరావతి సైదులు, చిట్టిబాబునాయక్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, వెలిశెట్టి రామకృష్ణ, సాధినేని శ్రీనివాస్‌రావు, హ్యా శ్రీనివాస్‌రెడ్డి, దుర్గా ప్రసాద్, కరీం తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ

దేవరకొండ : రైతులు పండించిన వరి ధాన్యంను వెంటనే కొనాలని,వడ్లకు రూ.500 ల బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణములో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు నిరసన చేపట్టారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం, దగా చేయడమే అన్నారు.రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎట్లా ప్రకటిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం చేయడమే అన్నారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందని, అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారన్నారు. రైతు బంధు , రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రెగటి మల్లికార్జున్ రెడ్డి,ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, రమావత్ దస్రు నాయక్, లోకసాని తిరుపతయ్య, గాజుల ఆంజనేయులు, నట్వ గిరిధర్, కేసని లింగా రెడ్డి,బొయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య, నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్, కేతవత్ శంకర్,జర్పుల లోక్య నాయక్, రమావత్ తులిసిరాము, వింజమూరి రవి, దండేకర్ ప్రసాద్, పొట్ట మదు, నల్లగసు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ

చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన చెవిటి శాంతి కుమార్ గత పది రోజుల క్రితం హైదరాబాదులో లారీ యాక్సిడెంట్ కు గురై గాయపడ్డాడు. ఈ మేరకు గాయపడిన వ్యక్తి కుటుంబ ఆర్థిక పరిస్థితులు గమనించి అతని చిన్ననాటి స్నేహితులైన 2009-2010 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు హైదరాబాద్ నాగోల్ పవన్ సాయి హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ చేయించుకుంటున్న స్నేహితుడు శాంతి కుమార్‌ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 వేల ఆర్థిక సహాయం అతని అమ్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు దయా యాదవ్, వల్లపు శోభన్ బాబు, నాయిని నరేష్,కుంభం చరణ్,బోయిని ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

డీపీఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాలలో పారిశుధ్యం తనిఖీ చేసిన ఆయన వీధులలో, డ్రెయినేజీలలో ఉన్న చెత్త ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క మురికి కాలువ మరియు రోడ్లు అన్ని శుభ్రపరచాలని, మురికి కాలువలో తీసిన పూడికని ఎత్తాలి, గ్రామపంచాయతీలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు రాకుండా మురికి కాలువలు చివరి భాగంలో ఇంకుడు గుంతలు నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దొడ్డి నరేష్, పంచాయతీ కార్యదర్శులు అఖిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

అవంతిపురం, ఇమాంపేటలో సమస్య వస్తే సూర్యాపేటకు మంచినీళ్లు బందా..?

- ఆ ప్రాజెక్టుల వద్ద మరమ్మతులు పూర్తి అయితేనే నీటి సరఫరా
- అప్పటి వరకు నీటి కొరతే నా...!
- ట్యాంకర్ల ల ద్వారా వార్డులకు నీటి సరఫరా
- 48 వార్డులకు సాధ్యమేనా...?

నవతెలంగాణ-సూర్యాపేట

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.ప్రధానంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్మాణం చోటు చేసుకున్న అవంతిపురం, ఇమాంపేట జంక్షన్ వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తినా సూర్యాపేట పట్టణానికి భగీరథ నీళ్లు బంద్ అవుతున్నాయి.ఒక్కసారి మిషన్ భగీరథ నీటి సరఫరా ఉన్న మోటార్లు రిపేరు కావడం మరోమారు పైపు లైన్ లీకేజీలు, మరమ్మతులు అంటూ సకాలంలో పట్టణ ప్రజలకు మంచినీళ్లు అందక నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందుకు నిదర్శనంగా ఇటీవలే పలుమార్లు అవంతిపురం లో గల ప్రాజెక్టులో విద్యుత్తు సమస్య లోపంతో పాటు మోటార్ల మరమ్మత్తులు ఇంకా పైపు లీకేజీలు, ఇంకోసారి పైపులు పగలడం ఇలా రకరకాల సమస్యలతో సూర్యాపేట పట్టణానికి పలుమార్లు వేర్వేరుగా రోజుల పాటు కృష్ణా జలాలు నిలిచిపోయిన విషయం తెలిసిందే.





తెలంగాణ -ఆంధ్ర రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతం గా ఉన్న సూర్యాపేట మున్సిపాలిటీ 92 చదరపు కిమీ ల విస్తీరణముతో 35000 గృహాలతో 1 లక్ష 80 వేల జనాభాతో 48 వార్డు లు గా పట్టణం ఏర్పడి ఉన్నది.కానీ వేసవి కాలం వచ్చింది అంటే నీటి కొరత తో పాటు ఇండ్లలో ఎండి పోయిన బోర్లతో ప్రజలు నీటి కష్టాలు పడుతున్నారు. కాగా గత 1976 లో సూర్యాపేట పట్టణానికి సమీపంలో గల మూసి ప్రాజెక్టు వద్ద పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడి నుండి 18 కి మీ ల మేర పైపు లైన్ వేసి మోటార్ల ద్వారా పట్టణములో గల నిర్మల హాస్పిటల్ రోడ్డు లో ట్యాన్క్ నిర్మించి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడి నుండి నీటి ని శుద్ధి చేసి పట్టణ ప్రజలకు 3 రోజులకు ఒక సారి నీటి సరఫరా చేసేవారు. పైపు లైన్ లేని ప్రాంతాల్లో బోర్ల ద్వారా నీటి సరఫరా అందించడం జరిగేది.కాగా ఈ క్రమంలో ప్రజలకు మూసి మురికీ నీరు వద్దని స్వచ్ఛమైన సాగర్ నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో 2002 సంవత్సరంలో అప్పటి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యన్నారాయణ కౌన్సిల్ తీర్మానం మేరకు దోసపహాడ్ పథకం తీసుకువచ్చారు. వెంటనే అనాజిపురం సమీపంలో గల గాండ్ల చెరువులో సాగర్ నీటిని నింపి పంపింగ్ చేయడానికి గాను స్టోరేజిగా ఏర్పాటు చేశారు. ఇందుకు గాను ఆనాటి ప్రభుత్వ అనుమతితో ప్రజారోగ్య శాఖ పబ్లిక్ హెల్త్ వారి సహకారంతో దోసపహాడ్ నుండి సూర్యాపేట వరకు పైపు లైన్ వేసి సైనిక్ పురి లో ప్లాంట్ నిర్మాణం చేశారు. ఇక్కడ నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పట్టణంలోని 17 వార్డులకు దోసపహాడ్ నీటిని అందించగా... మిగిలిన 17 వార్డులకు మూసి నీటిని 2018 జూన్ వరకు అప్పట్లో ఉన్న 34 వార్డులకు నీటిని సరఫరా చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ఆనాటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంటకండ్ల జగదీశ్‌రెడ్డి మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చారు. దీంతో 2018 జులై నుండి మూసి ,దోసపహాడ్ నుండి వచ్చే నీటి సరఫరాను నిలిపి వేసి మిషన్ భగీరథ నీటిని ఆర్ డబ్ల్యు ఎస్ వారి ఆధ్వరంలో ఇమాం పెట నుండి పట్టణానికి పంపింగ్ చేస్తూ అన్ని వార్డులకు కృష్ణా జలాలను సరఫరా చేస్తున్నారు.ఈ పంపింగ్ నాగార్జున సాగర్ నుండి అవంతి పురం...అక్కడి నుండి చిట్యాల వద్ద పంపింగ్ చేసుకొని సుమారు 45 కి మీ దూరం పైపు లైన్ ద్వారా ఇమామ్ పెట లోని నీటి శుద్ధి కేంద్రంలో నీటిని శుద్ధి చేసిన తర్వాత సూర్యాపేట, కోదాడ పట్టణ, నియోజక వర్గ గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. కాగా అవంతిపురం ప్రాజెక్టు నుండి ఇమామ్ పేట వరకు అక్కడి నుండి సూర్యాపేటకు ప్రతి రోజు 20 ఎం ఎల్ డి మంచినీళ్లు సరఫరా అవుతున్నాయి. ప్రధానంగా గతంలో మూసి, దోసపహడు ప్రాజెక్టుల ద్వారా ఆనాడు పట్టణానికి 21 యంఎల్‌డిల మంచినీళ్లు సరఫరా అయ్యేవి.వీటిని పూర్తి స్థాయిలో బంద్ చేసి ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన కృష్ణాజలాలను అందిస్తున్న విషయం తెలిసిందే.

ఇటీవల కాలంలో అవంతిపురం ప్రాజెక్టు వద్ద తో పాటు దారి పొడవునా ఉన్న పైపులైన్ నిర్మాణాల ప్రాంతాల్లో లికేజీలతో పట్టణంలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రైతుల భూములు లో గల పైప్ లైన్ పగలడం తో పట్టణానికి మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నామని భగీరథ అధికారులు ప్రకటిస్తున్నారు. ఈ తతంగం అంతా కూడా ప్రకృతి పరంగా జరుగుతున్న లోపాలు అయినప్పటికీ మిషన్ భగీరథ ప్రాజెక్టు లో ఏమైనా సమస్యలు తలెత్తితే సూర్యాపేట పట్టణానికి మాత్రం మంచినీళ్లు నిలిచిపోతున్నాయి. ఇటీవలే నీటి ఇబ్బందులు వరుసగా తలెత్తుతున్నాయి. ఈ విధంగా అవంతిపురం, ఇమాంపేట లో ఎలాంటి సమస్యలు తలెత్తినా నిరంతరం సూర్యాపేట పట్టణానికి మంచినీళ్ల సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఆయా ప్రాంతాల్లో మరమ్మతులు పూర్తి అయితే కానీ పట్టణానికి మంచినీటి సరఫరా జరిగే పరిస్థితి కనిపించడం లేదు. అప్పటివరకు ఆగక తప్పడం లేదు. ప్రధానంగా ప్రత్యామ్నాయంగా మంచినీళ్ల సరఫరా కి ఎలాంటి ముందస్తు ప్రణాళికలు, ప్రత్యామ్నాయ చర్యలను ఇంజనీరింగ్ నిపుణులు కానీ సంబంధిత అధికారులు గానీ ప్రజాప్రతినిధులు, ఆలోచనలు చేయక పోవడంవల్ల అవాంతరాల సమయంలో ఇబ్బందులు తప్పడంలేదు. ఈ చర్యలతో అవంతిపురం, ఇమాంపేట లతో పాటు మార్గమధ్యలో పైప్ లైన్ లలో ఎలాంటి సమస్యలు తలెత్తినా కూడా సూర్యాపేట పట్టణానికి మంచినీటి సరఫరా నిలిచిపోతుంది. కాగా ఒక్కొక్కసారి పైప్ లైన్ లలో ఆటంకాలు ఏర్పడుతుండడంతో ప్రతిరోజు సరఫరా అయ్యే 20 యం.ఎల్.డి నీటి సరఫరా కు బదులు 14, 16 యం.ఎల్.డి నీళ్ల మాత్రమే సరఫరా అవుతుండడంతో అన్ని వార్డులకు భగీరథ నీళ్లను అందించలేక పోతున్నారు. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని ఉన్నట్లయితే ఆయా ప్రాంతాల నుండి పట్టణానికి మంచినీళ్లను సరఫరా చేసే అవకాశం ఉండేది. ఎప్పుడైతే మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా పట్టణానికి మంచినీళ్లు సరఫరా అవుతున్నాయో అప్పుడే సంబంధిత శాఖ అధికారులు దోసపహడు ప్రాజెక్టు నీటి సరఫరాకు తాళం వేసేశారు. అదే విధంగా మూసి ప్రాజెక్టు నుండి నీటి సరఫరాను నిలిపివేస్తూ డమ్మీ చేశారు. దీంతో పట్టణానికి మంచినీటి సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యల మార్గం లేకపోవడంతో ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు తమ ,తమ వార్డులలో మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా ప్రజల ఇంటింటికి మంచినీళ్లను సరఫరా చేస్తున్నారు. కానీ ఈ విధానం 48 వార్డులకు సాధ్యమేనా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యామ్నాయ మార్గం రూపొందించే వరకు ప్రజలకు నీటి కష్టాలు తప్పేలా లేవు. ప్రస్తుతానికి ఎండాకాలంలో నీళ్ల తీవ్రత తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అవంతిపురం, ఇమాంపేట లతో పాటు మధ్య పైపులైన్ల లలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని మరమ్మతులు చేస్తూనే సూర్యాపేట పట్టణానికి మంచినీటి సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గము చూడక తప్పదు.అవసరమైతే దోసపహడ్, మూసి ప్రాజెక్టులను రీ ఓపెన్ చేసి వాటి ద్వారా వార్డులకు మంచినీటి ని సరఫరా చేయాలని పలువురు కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో పట్టణ ప్రజలకు మంచి నీటి కష్టాలు తప్పవేమో.

ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రూపు-1 పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు
- ఫ్లైయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలి
- గ్రూప్-1 పరీక్షలకు 9744 మంది



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఈనెల 27వ తేదీన జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రులపై ఎన్నికకు, అదేవిధంగా జూన్ 9న జరిగే గ్రూపు-1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, తాసిల్దారులు, ఆర్డీవోలు, జిల్లా అధికారులతో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. శాసనమండలి ఎన్నికలకు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు 142 జంబో బ్యాలెట్ బాక్సులు శ్రీ సత్య సాయి జిల్లా నుండి తెప్పించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల గాను సూర్యాపేటలో 31 పోలింగ్ కేంద్రాలు, కోదాడలో 22 పోలింగ్ కేంద్రాలు, హుజూర్‌నగర్లో 18 పోలింగ్ కేంద్రాలు మొత్తం 71 పోలింగ్ కేంద్రాలలో అని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 51,497 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.(ఎఫ్ ఎస్ టి) ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ల చే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జూన్ 9వ తేదీన జరిగే గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో 40 సెంటర్లలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 9,744 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ తెలిపారు. వీరికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రాహుల్ అంటే మాట్లాడుతూ జిల్లాలో జరిగే గ్రూప్ -1 పరీక్షలకు అన్ని కేంద్రాలలో బందోబస్తుకు పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు పరీక్ష కేంద్రాలలోకి మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని ,అన్ని కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసీ, విద్యుత్ శాఖ, రోడ్లు భవనాల శాఖ, తమ పూర్తి సహకారం అందించాలన్నారు.పట్టబద్రుల ఎన్నికలలో ఎఫ్‌ఎస్టిలు పనిచేస్తాయని ఈ ఎన్నికలకు జిల్లా ఫోర్స్‌నె ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ వివి అప్పారావు ,బ్యాలెట్ బాక్సెస్ నోడల్ ఆఫీసర్ డిపిఓ సురేష్ కుమార్, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ,పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ మత్స్య శాఖ అధికారి రూపేందర్ సింగ్, వెహికల్, ట్రాన్స్పోర్ట్ నోడల్ అధికారి ఆర్టిఓ సురేష్ రెడ్డి ,ఎంసీసీ నోడల్ ఆఫీసర్ డిఎఫ్ఓ వి సతీష్ కుమార్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ ఎస్ పద్మ ఎంసీఎంసీ నోడల్ ఆఫీసర్ డిపిఆర్ఓ ఏ రమేష్ కుమార్, ఎలక్ట్రో రోల్స్ మోడల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్, అబ్జర్వేషన్ మోడల్ ఆఫీసర్ లక్ష్మణ నాయక్, పిడబ్ల్యుడి నోడల్ ఆఫీసర్ వెంకటరమణ ,మాస్టర్ ట్రైనర్స్ వి రమేష్ ,వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎన్నికల సూపర్డెంట్ శ్రీనివాసరాజు, వేణు, రమేష్ ,గ్రూప్ వన్ పరీక్షల సూపరిండెంట్ పద్మారావు ,కలెక్టరేట్ ఏవో మందాడి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుని కూతురికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చివ్వేంల

1997-1998 బ్యాచ్ జడ్.పి. హెచ్.ఎస్ చందుపట్ల (బి)పాఠశాలలో పదవ తరగతి స్నేహితుడు, చివ్వెంల గ్రామానికి చెందిన జక్కలి రాంబాబు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న 1997-1998 బ్యాచ్ 10వ తరగతి స్నేహితులు గురువారం జక్కని రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి కూతురి ఉన్నత చదువుల కోసం రూ.33వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, గోపిరెడ్డి , పుట్ట వెంకటేశ్వర్లు , అమ్ము , నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల పాలనలో.. బీజేపీ చేసిందేమీ లేదు

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పదేండ్ల పాలనలో బీజేపీ పేదలకు చేసింది ఏమీ లేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయి అన్నారు. పరిశ్రమలు ప్రయివేటు పరం చేయడం వల్ల ఐదు కోట్ల ఉద్యోగాలు పోయాయన్నారు. వరుసగా కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రయివేటుజపం పటించటం వల్ల కార్మికులు కర్షకులు రైతులు అన్ని రంగాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. కార్మికులు వీధిన పడే పరిస్థితి దాపురించిందన్నారు. నిరుద్యోగం పెరిగి అప్పులు పెరిగాయన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. కేవలం అదాని, అంబానీ వంటి వారికి మాత్రమే రుణమాఫీ చేయడం వల్ల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్పొరేట్ శక్తులకు లాభం వాటిల్లిందన్నారు. ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించకపోయినట్లయితే రాబోయే రోజుల్లో మరిన్ని కఠినమైనటువంటి సమస్యలు ఎదుర్కోవలసిన పరిస్థితి వస్తుందన్నారు. న్యాయవ్యవస్థ కాగ్ లోక్పాల్, సిబిఐ, ఈడి లాంటి సంస్థలు ఉపయోగించుకొని ప్రతిపక్ష నాయకులపై దాడులు నిర్వహించి దేశంలో ఒక భయానక ఉత్పాతాన్ని బీజేపీ ప్రభుత్వం సృష్టించిందని అన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాష్ట్ర కౌలు రైతుల సంఘం నాయకుడు కోప్పోజు సూర్యనారాయణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు నాయకులు కంబాల శ్రీనివాస్ దేవవరం మల్లేశ్వరి పూకల వెంకటేశ్వర్లు పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు నంద్యాల రామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రయివేటు టీచర్ల పాత్ర కీలకం

- ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు యాదవ్



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రయివేటు టీచర్ల పాత్ర కీలకమని తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాగరాజు యాదవ్ మాట్లాడుతూ మే 27న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రయివేట్ టీచర్ల ఓట్లు కీలక పాత్ర పోషించనున్నాయని అన్నారు. పట్టభద్రుల ఓటర్లో లక్ష మంది పైగా ప్రైవేట్ టీచర్ల కుటుంబాలే ఉన్నాయని కానీ ప్రైవేట్ టీచర్లకు ఎలాంటి సహాయం అందట్లేదని అన్నారు. భారత దేశం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యల్లో నిరుద్యోగ సమస్య ప్రధానమైనదని, డిగ్రీలు, పోస్టు గ్రాడ్యుయేట్ల ఉపాధ్యాయ శిక్షణ, బీఈడీ, డీఈడీ వంటి ఉన్నత విద్యను అభ్యసించిన నిరుద్యోగులు పట్టభద్రులు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం, రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులుగా చాలీ, చాలని జీతాలతో విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో మాకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా మాకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ఉచిత విద్య మరియు ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలు కల్పించాలి. ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రతి డీఎస్సీలో కొన్ని పోస్టులను కేటాయించాలి.. ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ ఎన్నికల ఓటర్ హక్కు కల్పించాలని నాగరాజు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సింగం నాగమణి, పయ్యావుల ప్రకాష్, మన్నెం నాగరాజు, పిల్లి ఆనంద్‌కుమార్, కృష్ణకుమారి, నలబోలు భూపాల్‌రెడ్డి, పింగళి నర్సిరెడ్డి, విజయ్‌కుమార్, జె. సతీష్, అనూష, నాగ వీర, నవీన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మారోజు వీరన్న 25వ వర్ధంతి



నవతెలంగాణ- తిరుమలగిరి

అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాల సిద్ధాంతకర్త, తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాట యోధుడు మారోజు వీరన్న 25వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పూలే అధ్యయన వేదిక, సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక ప్రజా సంఘ నాయకులు ఉద్యమకారులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న నిచ్చెన మెట్ల సామాజిక కుల వ్యవస్థ పై తిరుగుబాటు చేసి కుల నిర్మూలన జరగకుండావర్గ ఐక్యత సాధ్యం కాదని వీరన్న చెప్పాడని వివరించారు. వీరన్న ఆశయం నెరవేరాలంటే దళిత బహుజనులు ఐక్యమై రాజ్యాధికార పోరాటంలో ముందుకు వచ్చి సామాజిక అసమానతలు లేని మానవ ప్రపంచాన్ని నిర్మాణం చేసుకున్నప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అధ్యక్షులు కందుకూరి సోమన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాం ప్రభు, ఎమ్మెస్ పి జిల్లా నాయకులు కందుకూరు శ్రీను, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కులవర్గ జమిలి పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం స్టేజి వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టిపల్లి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మారోజు వీరన్న 25వ వర్ధంతి సందర్భంగా వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. చిన్న వయసులోనే పాలకుల రాజ్యహింసకు బలైనప్పటికీ ఇప్పటికీ ఆయన అందించిన మార్గం దళిత బహుజన వర్గాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు.భౌగోళిక తెలంగాణ కాదు,ప్రజాస్వామిక తెలంగాణ కావాలని దళిత బహుజనులను బలమైన సామాజిక రాజకీయ నిర్ణయాత్మక రాజ్యాధికార శక్తిగా మార్చడానికి తన శక్తినంతా ధార పోసిన గొప్ప వ్యక్తి మారోజు వీరన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరగాని బిక్షపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ రామకృష్ణ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగునికి 2లక్షల విలువగల రోబోటిక్ లెగ్ అందజేత



నవతెలంగాణ-నేరేడుచర్ల

రెండు లక్షల విలువగల రోబోటిక్ లెగ్ (కృత్రిమ కాలు) ను వికలాంగుడు వేప చేదుల సైదులుకు పట్టణంలోని పోరెడ్డి స్వరాజ్యలక్ష్మి ఆమె భర్త పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారుడు సైదులు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్య కారణాలతో తన కాలు తీసివేసినట్లు తెలిపారు. కృత్రిమ కాలు అందజేసిన స్వరాజ్యలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. కృత్రిమ కాలు వల్ల మునపటిలా అన్ని పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజమూరి శ్రీకాంత్, ఇంజమూరి పున్నయ్య, గోవి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుర్రి లింగ య్య గురువారం మరణించగా వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ ఆడపిల్ల వివాహం జరిగినా, గ్రామంలో ఎవరైనా మరణించినా ఆ కుటుంబాలకు అండగా నేనున్నా అంటూ వారికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు జూకూరి గాంధీ, లోడంగి లింగయ్య సైదులు, సైదులు, లింగయ్య మామిడి చంద్రం, మేకల సైదులు, యడవెల్లి మనోజ్, రణపంగ చరణ్, రాజు, విద్యాసాగర్, రంజిత్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

- సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్

నవతెలంగాణ-కోదాడరూరల్

రాజీమార్గమే రాజమార్గం అని సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ అన్నారు. గురువారం పట్టణంలో కోర్టు ఆవరణంలో జూన్ 8న జరిగే లోక్ అదాలత్ పురస్కరించుకొని క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ శ్యామ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. జూన్ 8న జరగబోయే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని కక్షిదారులు వారి కేసుల పట్ల అవగాహనతో ఉండి రాజీ చేసుకోవాలని సూచించారు. ఇలాంటి లోక్‌అదాలత్‌ల వల్ల కక్షి దారులకు వ్యయ ప్రయాసలు ఉండవని మరియు ఇరుపక్షాలు రాజీమార్గంతో వారికి ఉన్న సమస్యలు పరిష్కరించుకోవాలని రాజీమార్గమే రాజమార్గం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శ్యాంసుందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, పిపి బొబ్బ కోటిరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, బార్ అసోసియేషన్ సభ్యులు మంద వెంకటేశ్వర్లు, కోదూరు వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, ఎస్కె నాగుల్ పాషా, సీనియర్ న్యాయవాదులు వి రంగారావు, సిలివేరి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ రహీం ,ఉయ్యాల నరసయ్య, రంజాన్ భాష, రియాజ్, బాలయ్య శరత్ కుమార్, మండల లీగల్ సెల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలు

- దొంగలపై నిఘా పెంచాలని వేడుకొంటున్న ప్రజలు



నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణ-ఆంధ్ర సరిహద్దులో ఉన్న మఠంపల్లి మండలంలో ఇటీవల వరుస దొంగతనాలతో ప్రజలు, రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే నెలలలో నేటి వరకు మండల కేంద్రంలో మూడు వరుస దొంగతనాలు, వ్యవసాయ భూములవద్ద ఉన్న మోటార్లు చోరీకి గురవుతున్నాయి. తెలంగాణ-ఆంధ్రా సరిహద్దు ప్రాంతం కావడంతో దొంగతనాలు అధికమవుతున్నాయని, మట్టపల్లి వద్దఉన్న కృష్ణానదివంతెనపై నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. మండలకేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న కిరణాషాప్‌లో చోరీ జరిగి 12 తులాల బంగారం, లక్షకు పైగానగదు దోచుకెళ్లారు. రోడ్డువెంటవున్న ఓ హోటల్‌లో దొంగ తనాలు జరిగాయి. యాతవాకిళ్ళ, భీల్యానాయక్ తండా తదితర ప్రాంతాల్లో వ్యవసాయ బావుల వద్ద ఉన్న 15 మోటార్లకు పైగా చోరీకి గురయ్యాయని రైతులు వాపోతున్నారు. పలుచోట్ల మోటార్లు పగులగొట్టి అందులో వున్న కాపార్ వైర్ చోరీచేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో చోరీలు చేసి తప్పించుకోవటం పరిపాటిగా మారిందని, మట్టపల్లి వంతెనవద్ద ఉన్న నిఘాను కట్టుదిట్టం చేయాలని, వంతెనపై వచ్చి పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, చోరీ కేసుల విచారణను వేగవంతం చేయాలని, మండల కేంద్రంలో పోలీసు గస్తీ పెంచాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

దండు మైసమ్మ ఆలయ పూజారికి విశ్వ పురోహిత రత్న బిరుదు ప్రదానం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ పూజారి అబ్బోజు సతీష్ చార్యులకు తెలంగాణ విశ్వ కర్మ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వ పురోహిత రత్న బిరుదు ను అందజేశారు. బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన సమావేశంలో ఈ బిరుదును అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు వేముల వాడ మదన్ మోహన్ ఆచార్యులు, విశ్వజ్యోతిర్లింగ పీఠాధిపతి రామడుగు నర్సింహ చార్యుల చేతుల మీదుగా ఈ బిరుదు అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

2024-25వ విద్యా సంవత్సరం కు కార్పొరేట్ కళాశాలల యందు ప్రవేశము పొందుటకు మార్చి -2024 పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని /విద్యార్థులు ఈ నెల 15 నుండి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తునట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కె.జగదీశ్వ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు https://telanganaepass.cgg.gov.in అంతర్జాలం ద్వారా సంబందిత ధ్రువ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ
మనుగడ తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | మే 17, 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి సాయం



నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రానికి చెందిన బొల్లం రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ కేదారి గౌడ్ గురువారం యాభై కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ప్రశాంత్, కృష్ణ ,కనకయ్య, కోటయ్య, ప్రవీణ్, మహేష్, అవినాష్, చింటూ, ఉమేష్, శివ సత్తయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

వరిపంట దిగుబడి అంచనా ప్రయోగం



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 72లో యాసంగి వరిపంట దిగుబడి, పంటకోత ప్రయోగం గురువారం నిర్వహించారు. ఇట్టి పంటకోత ప్రయోగంలో 5 మీటర్ల వెడల్పు, 5 మీటర్ల పొడవులో వరి పంట కోత నిర్వహించగా 8కేజీల 20 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. యాసంగి వరి దిగుబడి అంచనాలను రూపొందించడానికి ఇట్టి పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి , మండల గణాంక అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి భవ్యత , రైతు ఇంజ అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా ?

- మూసీ పరివాహక ప్రాంతంలో ఏ-గ్రేడ్ కిందనే ధాన్యం కొనుగోలు చేయాలి
- బీ-గ్రేడ్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్



నవతెలంగాణ-వలిగొండ

రెండు నెలలుగా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు గోస పడుతుంటే ప్రభుత్వానికి ఏమాత్రం పట్టదా ? ప్రజల ఓట్లు వేయించుకోవడమే కాదు, రైతుల గోస కూడా పట్టించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జహంగీర్ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జహంగీర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని మాట్లాడారు. రెండు నెలలుగా మార్కెట్లలో రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోళ్ల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల గోస ప్రభుత్వానికి ఏమాత్రం పట్టదా, ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లు వేయించుకోవడం తప్ప రైతుల సమస్యలు పట్టించుకోరా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంతంలో రైతులను ప్రభుత్వం తీవ్రమైన మోసం చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు 'ఏ గ్రేడ్' ఇవ్వకుండా బి గ్రేడ్ కింద కొనుగోలు చేయడం రైతాంగానికి తీవ్రమైన అన్యాయమన్నారు. వెంటనే బి గ్రేడ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రభుత్వం, వాతావరణ శాఖ వర్షాలు రాబోతున్నాయని హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ఇంకా అనేక గ్రామాల్లో దాన్యం కుప్పలు, కుప్పలుగా కొనుగోలు జరపకుండా మిగిలిపోయిందన్నారు. అకాల వర్షాలు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కొనుగోళ్ల వేగవంతం చేయాలని లారీల కొరతను, గన్ని బ్యాగుల కొరతను వెంటనే నివారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల మధ్య సరైన సయోధ్య లేకపోవడంతో ఇద్దరి మధ్య రైతులు నష్టపోతున్నారన్నారు తరుగు పేరుతో క్వింటాల్ కు 5 కిలోల చొప్పున మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇది ప్రభుత్వానికి తెలియదా?? అని ప్రశ్నించారు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల జరపాలని డిమాండ్ చేశారు. అదే విధంగా 500 రూపాయల బోనస్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతు సమస్యలపై పోరాటాన్ని మరింత వేగవంతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కల్కూరి రామచంద్రర్, మెరుగు వెంకటేశం, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ మండల కమిటీ సభ్యులు ఏలే కృష్ణ, కలుకూరి ముత్యాలు, కందడి సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, సీపీఐ(ఎం) మండల నాయకులు వేముల నాగరాజు, కొమ్ము స్వామి, దయ్యాల సత్యరాములు, కందగట్ల సాయిరెడ్డి, వేముల జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.



అంతటా ఓట్ల ముచ్చట్లే..

- అంచనాలు వేసుకుంటున్న రాజకీయ పార్టీలు
- ప్రజల్లో సైతం ఎవరు గెలుస్తారోనని చర్చలు
- జూన్ 4న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు ముగియడంతో.. జిల్లాలో ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాల ముచ్చట్లే వినిపిస్తున్నాయి. మే 13న భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఓట్ల పండుగ ఉత్సాహంగా ముగిసింది. వృద్ధుల నుంచి యువకుల వరకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల తీర్పు ఈవీఎంలతో నిక్షిప్తమై ఉంది. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు దాదాపు నెల రోజులకు పైగా హోరాహోరీగా ప్రచారం చేశారు. తొలి తీర్పు కోసం ఓటర్ల నిర్ణయంపై ఆధారపడ్డారు. ఆలేర్ నియోజకవర్గం వ్యాప్తంగా 2,35,143 మంది ఓటర్లు ఉండగా.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 1,94,574 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. దీంతో 82.58 శాతం పోలింగ్ నమోదయింది. గతంతో పోలిస్తే ఎన్నికలో 2.58 శాతం పోలింగ్ పెరిగింది. ఓటు హక్కు వినియోగంపై అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.వలస వెళ్లిన ఓటర్లు సైతం తమ గ్రామంలో ఓటు వినియోగించుకునేందుకు తరలివచ్చారు. దీంతో నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెరిగింది. ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. ఎన్నికల్లో ఎవరు విజేతగా నిలుస్తారో తెలియాలంటే వచ్చేనెల 4వ తేదీ వరకు నిరీక్షించాల్సిందే.

పోలింగ్ సరళిపై ఆరా..

ఎన్నికలు ముగియడంతో ఎక్కడ చూసినా ఏ అభ్యర్థి గెలుస్తాడో అనే ముచ్చట్లే వినిపిస్తున్నాయి.. హోటల్లు, టీస్టాల్, అక్కడక్కడ చెట్ల కింద, నలుగురు రైదుగురు కలిసే ప్రాంతాల్లో ఎవరు చూసినా ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడోనని చర్చించుకుంటున్నారు. ఓటర్లు కాకుండా రాజకీయ పార్టీల నేతలు, బరిలో ఉన్న అభ్యర్థులు అంచనాలతో కుస్తీ పడుతున్నారు. ముఖ్య నేతలతో మాట్లాడి పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్నారు. తమ పార్టీకి ఎక్కడెక్కడ ఎన్ని ఓట్లు వస్తున్నాయో అంచనా వేస్తున్నారు. ప్రతికూల పరిస్థితులు అందుకు గల కారణాలను విశ్లేషిస్తున్నారు. మరికొందరు అభ్యర్థులు నియోజకవర్గం మొత్తంగా తమ ఓటర్ల మెజారిటీపై లెక్కలు వేసుకుంటున్నారు. కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు, వారి గ్రామంలో వచ్చే మెజారిటీ గురించి నాయకుల దగ్గర పోలింగ్ సరళిని బట్టి విశ్లేషిస్తున్నారు. ఎవరికి వారే ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



మిల్లుల వద్ద ధాన్యాన్ని త్వరగా అన్‌లోడ్ చేయించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మిల్లుల వద్ద ధాన్యాన్ని త్వరగా అన్‌లోడ్ చేయించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో రైసు మిల్లుల ప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్లను సమీక్షిస్తూ.. మిల్లులకు ఇచ్చిన కెపాసిటీని పూర్తి చేయాలని, రైతుల నుండి కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని మిల్లులలో స్పేస్ పెంచుకొని ధాన్యం లారీలను త్వరగా అన్ లోడ్ చేయించాలని, ఆ వెంటనే ఆన్ లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో 524 కోట్ల రూపాయల విలువ గల 2 లక్షల 39 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.

డెంగ్యూను నివారిద్దాం



- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పాపారావు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

సమాజంలో భాగస్వామ్యమై డెంగ్యూను నివారణకై ముందుకు వెళ్లాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై పాపారావు అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవంను పురస్కరించుకొని భువనగిరి పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం నుండి ర్యాలీనీ అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం 'సమాజంలో భాగస్వామ్యమై-డెంగ్యూను నివారిద్దాం' అనే ఉద్దేశంతో ముందుకు సాగాలన్నారు. పరిసరాలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను, నిల్వ ఉన్న నీటి ట్యాంకర్లను, పాత టైర్లను, గుర్తించి వాటిని తొలగించాలని తెలియజేశారు. ప్రతి శుక్రవారం డ్రైడే-ఫ్రైడేగా పాటించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పందులు, బాతులను నివాస ప్రాంతాలకు దూరంగా ఉండేటట్లు చూసుకోవాలనిన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలంతా వ్యాధులను నివారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్ ,డాక్టర్ వంశీకృష్ణ, డిప్యూటీ డిఈఎమ్ డి మధుసూదన్ రెడ్డి, ఏ ఎం ఓ డాక్టర్ ఎన్.మధుమోహన్ రావు, హెల్త్ ఎడ్యుకేటర్ సి.సాయి రెడ్డి, సి ఎస్ వో నగేష్ , ఎల్ టి. ప్రవీణ్ కుమార్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

రైతు సంగం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి

రైతులు పండించిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్యలు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకుని అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని విడనాడాలని మార్కెట్లో ధాన్యం పోసి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ 30శాతం కొనుగోలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గడ్డమీది నరసింహ తలారి మాతయ్య, తుటి వెంకటేశం, సిద్ధంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తాం

చౌటుప్పల్ ఆర్డీవో కృష్ణ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు చేపడతామని చౌటుప్పల్ ఆర్డీవో కృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలో శివారెడ్డి గూడెం గ్రామంలో మార్కెట్ సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలుపై అధికారులతో ఆరా నిర్వాహకులపై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉందని చెప్పడంతో వెంటనే సమస్యలు పరిష్కారం చెప్పారు. వర్షాలు వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులు ఆదేశించారు. పది రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీరితో పాటు ఎంపీడీవో భాస్కర్ ఏపీఎం నీరజ తదితరులు ఉన్నారు

పాలకులకు రైతుల ఇబ్బందులు పట్టవా ?

- పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి



నవతెలంగాణ-రామన్నపేట

మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతుంటే పాలకులకు రైతుల సమస్యలు పట్టవా అని పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి ప్రశ్నించారు. గురువారం మండలంలోని దుబ్బాక గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గుండాల అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి వెంకటేష్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుకు రెండు లారీలు లోడ్ చేసి 24 గంటల్లో అన్లోడ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు సక్రమంగా కాంటాలు కాకపోవడం బార్దాన్ అందుబాటులో లేకపోవడం, వడ్లు లోడు అయినా, అన్లోడ్ కాకుండా, అన్లోడ్ అయిన వారానికి, ఒడ్లు షార్ట్ వచ్చినవి అని రైతులకు చెప్పి యంత్రాంగం నానా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కిసాన్ మోర్చా కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు గట్టు బాల్ రెడ్డి, క్యాస సత్యనారాయణ, మామిండ్ల కృష్ణ, రాపోలు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సింగం లింగస్వామి, హనుమంతరావు, బాత్క అశోక్, గుడాల మహేందర్, జలక వీరేశం, శుభకూటి కృష్ణమాచారి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, రైతులు వీరస్వామి, మల్లారెడ్డి, బిక్షం, లింగారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అకాల వర్షంల వల్ల తడిసిన ధాన్యంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒకవైపు ధాన్యం మార్కెట్లలోకి రైతులు తీసుకొచ్చి నెలలు గడుస్తున్నా వాటిని కొనుగోలు చేసి మార్కెట్ ల నుండి తరలించడంలో ప్రభుత్వం నుండి తీవ్రమైన జాప్యం జరగడం వల్లనే రైతులకు ఈ పరిస్థితులు వచ్చాయన్నారు.గ్రామాల్లో ధాన్యం నిలువ ఉందని, అకాల వర్షం తో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.ప్రభుత్వం మిల్లర్ల మధ్య రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం గోదాములను కేటాయించడం లేదని పేరుతో మిల్లర్లు ధాన్యాన్ని ప్రభుత్వం నుండి కొనుగోలు చేయకపోవడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే మిల్లర్లతో చర్చించి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొర్యర్ల పున్నమ్మ నరసింహ మల్లేష్ రమేష్ నరేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వరికి బోనస్ చెల్లించాలని రాస్తారోకో



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500లు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఎన్నికల ముందు వరికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మాట మార్చి రైతాంగాన్ని మరోసారి వంచించిందని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా వారికి మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నర్రి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధ గొని శీను, బోడ రాజు, తెలంగాణ బిక్షం,వీరమల్ల జంగయ్య, లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, నాయకులు సుర్వి యాదయ్య, పాండురంగ నాయక్, శ్రీరాముల నరసింహ, జక్కడి యదిరెడ్డి, నలపరాజు స్వామి, నలపరాజు రమేష్, ఉప్పల శ్రీను, వడ్డేపల్లి రాములు రాసాల వెంకటేష్, బొమ్మగోని రమేష్, చంద్రశేఖర్, శ్రీను పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి నరసింహ వృత్తిరీత్యా హైదరాబాద్ తెలంగాణ మైనార్టీ స్కూల్ ముషీరాబాద్ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధులలో ఉండగా దురదృష్టవశాత్తు చనిపోవడం జరిగింది. నరసింహ పీఆర్‌టీయు తెలంగాణ యూనియన్‌లో క్రియాశీల సభ్యుడిగా కొనసాగుతున్నారు. పీఆర్‌టీయు తెలంగాణ సంఘంలో ఎవరికైనా ఆపద కలిగినప్పుడు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించబడినందున వారి స్వగ్రామంలో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి సతీమణి వర్షితకు ఒక లక్ష రూపాయలు చెక్కుని రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రగోతంరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేల్లి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీలు పూల రవీందర్ పి ఆర్ టి యు తెలంగాణ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మధుసూధన్ రెడ్డి, టి. తిరుపతి రెడ్డి పాల్గొని నరసింహా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తెలంగాణ-రాజపేట

మండలంలోని నమిల హైస్కూల్ 1993-94 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా జరుపుకున్నారు. యాదగిరిగుట్ట రెడ్డిసత్ర భవనంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. 30 సంవత్సరాల తర్వాత మరోసారి కలసి కార్యక్రమాన్ని జరుపుకోవాలని ఉద్దేశంతో కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరొక్కసారి గుర్తు చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు. ఉపాధ్యాయుడు ఉప్పల రమేష్ ద్వారా జ్ఞాపకలను అందుకున్నారు. శాలువాతో సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. హాజరైన ప్రతి విద్యార్థి మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రస్తుత జీవిత విధానం గూర్చి తెలియజేశారు. విద్యార్థి దశ మరచిపోలేనిదని, కన్న ఊరు, తల్లిదండ్రులు, పాఠశాల, గురువులు ఎల్లప్పుడూ గుర్తుంటారని వారన్నారు. అందరూ కలిసి సామూహికంగా భోజనాలు చేసారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మే17. 2024 | www.navatelangana.com

ఘనంగా జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం

నవతెలంగాణ-చిలుకూరు

వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున డెంగ్యూ జ్వరాలు వచ్చే సూచనలు ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుశీల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు డెంగ్యూ రాకుండా తగు సూచనలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రియాంక సూపర్వైజర్ సావిత్రి సిహెచ్ఓ వినోదు హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ సుదర్శన్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఎంఎల్హెచ్పి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్‌కు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు మునగాల శ్రీకాంత్ కు ప్రమాద వశాత్తు ఎడమ కంటికి గాయం కాగా, ఆపరేషన్ జరిగిన నుండి కొన్ని నెలలుగా ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. వైద్య ఖర్చులకు గాను 25500 ఆర్థిక సహాయం మండల కేంద్రంలోని సంతు డిజిటల్ స్టూడియో వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయ్యన్న, జిల్లా సహాయ కార్యదర్శి ముప్ప సుఖేందర్ రెడ్డి ,మండల అధ్యక్షులు ఆవుల ఆనంద్ ,ఏనుగు రవీందర్ రెడ్డి ,దేవనబోయిన సైదులు, దుద్దు చంద్రం,గాలి యాదగిరి,భయ్యా రవి,జట0గి శేఖర్,అవిశెట్టి మల్లేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో పని చేస్తే విజయం మనదే



- ఉద్యోగులను, యువత ను మోసం చేసింది కాంగ్రెస్
- యువత నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ ను కలవాలి
- మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టుదలతో పనిచేస్తే విజయం మనదేనని మాజీ మంత్రి ,శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిఉద్యోగులు ,యువతను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని, మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలనే కృతనిచ్చయంతో యువత ఉద్యోగులు ఉన్నారన్నారు. నల్గొండ- వరంగల్ ,ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన విధివిధానాలపై శ్రేణుల కు దిశా నిర్దేశం చేశారు. ప్రచారంలో ఓటర్లను కలుస్తున్న సందర్భంగా ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరుద్యోగులు, యువత ఎండగడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయానికి కావలసిన సానుకూల వాతావరణం నియోజకవర్గం లో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సిద్ధంగా ఉన్న ,ప్రతి ఓటర్ ను కలావాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల తరహాలో వారం రోజులు బిఆర్ఎస్ శ్రేణులు ప్రజా క్షేత్రంలో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. మన పని విధానమే మన విజయానికి నాంది అని తెలిపారు. సిట్టింగ్ స్థానాన్ని బీఆర్ఎస్ నిలబెట్టుకోవడం ఖాయమన్నారు.

ఓట్లు కొనొచ్చు.. ధాన్యం కొనలేరా ?

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు
- సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
- అధికారులు స్పందించకపోవడంతో కొద్దిసేపు రాస్తారోకో

నవతెలంగాణ-రామన్నపేట



అకాల వర్షాలు ముంచుకు రావడంతో పాటు వానాకాలం సీజన్ ఆరంభం కాబోతుండడంతో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని, నాయకులకు ఓట్లు కొనే శక్తి ఉంటది గానీ.. ధాన్యం కొనే శక్తి లేదా అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం)-రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రైతులతో కలసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. అధికారులు స్పందించకపోవడంతో రోడ్డుపై బైటాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ మండలంలో 26 కేంద్రాల్లో ధాన్యం రాసులు పోసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో రోజుల తరబడి రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి దాన్యం తడిసి మొలకెత్తి రంగు మారడంతో రైస్ మిల్లులు కొనడం లేదని అన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైస్ మిల్లుల పరిమితి పూర్తికావడంతో లారీల కొరత ఏర్పడి రోజుల తరబడి దాన్యం కుప్పలవద్ద కాపలాకాయాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టాల కిరాయి పెరిగి ఆర్థిక భారం మోయాల్సివస్తుందని, ఓ వైపు కరువు ఏర్పడి అరకొర పంట పండితే చేతికొచ్చిన దాన్యం కొనేవారు లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని రైతులు అప్పులపాలు కావాల్సివస్తుందన్నారు. ఓట్లు కొనుగోలు చేసే పాలక పార్టీలకు ఒడ్లు కొనుగోలు చేసే శక్తి లేదా అని వారు ప్రశ్నించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రతిఫలం రాక రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తూందని వారు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్య మూలంగానే ధాన్యం కొనుగోలు నత్తనడకన సాగుతున్నాయని, శ్రద్ధ చూపకపోవడం వల్లే ధాన్యం కొనుగోలు వేగవంతం కావడంలేదని వారు ఆరోపించారు. ఒకవైపు అకాల వర్షాలు వచ్చి రైతులను కంటతడి పెట్టిస్తుంటే మరోవైపు సీజన్ మంచుకొస్తుండడంతో రైతులు మానసిక ఒత్తిడి గురుగుతున్నారని వారు అన్నారు. మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లక్షలాది బ్యాగుల ధాన్యం ధాన్యం రాశుల రూపంలో ఉందని, కొనుగోలు కోసం రైతాంగం ఎదురుచూస్తున్నారని వారన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన దాన్యం కొనుగోలు చేయాలని లేని పక్షంలో కలక్టరేట్ ముందు వేలాది మంది రైతులతో దర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. రైతులు చేస్తున్న దర్నా వద్దకు స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, ఎపిఎం రాంప్రసాద్, పిఏసిఎస్ సిఈఓ జంగారెడ్డి రాక రాస్తారోకోస్తారానికి వచ్చి సంబందిత అధికారులతో మాట్లాడి నాలుగు రోజుల్లో కొనుగోలు పూర్తిచేస్తామని హామి ఇవ్వడంతో దర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రరవిందర్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్, సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మగేష్, నాయకులు గాదె నరేందర్, వనం ఉపేందర్, గొరిగె సోములు, కందుల హనుమంతు, బల్గూరి అంజయ్య, బావండ్లపల్లి బాలరాజు, మేడబోయిన శ్రీనివాస్, వేముల సైదులు, చంద్ర శేఖర్, మేడి గణేష్, ఎర్ర కాటమయ్య, తొలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో త్వరలోనే పంచాయతీ ఎన్నికల సందడి..!

- ఎప్పుడెప్పుడని ఎదురుచూస్తున్న ఆశావాహులు
- ఇప్పటికే గ్రామాలలో తిష్ట వేసిన వైనం
- సర్పంచ్‌ల రిజర్వేషన్లపై కనిపించని స్పష్టత
- పాత పద్ధతినే కొనసాగిస్తారా..?
- ఆశావాహుల్లో నెలకొన్న అయోమయం
- ఏ ఊరికి ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఆందోళన

నవతెలంగాణ-చండూరు



త్వరలోనే గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందడి కొనసాగుతుందని జోరుగా చర్చ జరుగుతుంది. పంచాయతీ ఎన్నికల సమరం ఎప్పుడెప్పుడని ఆశవహులు ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య ఇప్పటికే చండూర్, గట్టుప్పల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆశావహులు తిష్ట వేసి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు జరగకపోతాయా 'నేను సర్పంచ్‌నో.. ఎంపీటీసీనో కాకపోతేనా అనే కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేసి ప్రజలతో మమేకమవుతున్నారు. స్థానిక సంస్థల సమరానికి ఆశావాహులంతా సన్నద్ధమవుతున్నారు. పాత పద్ధతిలోనే సర్పంచుల ఎన్నికలు జరుగుతాయా.. రిజర్వేషన్ మారుతుందా అని పలువురు అనుకుంటున్నారు. రిజర్వేషన్ల మార్పుపై ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు. గ్రామాల్లో స్థానికంగా ఉన్న కొంతమంది రాజకీయ నాయకులు ఈసారి ఊరికి సర్పంచ్‌వి నువ్వే ఎంపీటీసీవి నువ్వే అని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఈసారి మాత్రం ఎంత ఖర్చైనా సర్పంచ్, ఎంపీటీసీ గెలిచి తీరాల్సిందేనని ఆశావాహుల్లో ఆలోచన బలంగా నాటుకుపోయింది. ఇది ఇలా ఉంటే ఏ ఊరికి ఏ రిజర్వేషన్ వస్తుందోనని పలువురు ఆశాహవులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ఆలోచనలకు త్వరలో వెలువడే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌తో తెరపడనుంది.

బీసీలకు 35శాతం రిజర్వేషన్ కల్పించాలి

ఇడం కైలాసం జీఎంఎస్ ఎస్, బీఆర్ఎస్ గట్టుప్పల్ మండల కన్వీనర్



బీసీలకు గత స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన 25శాతం కాకుండా 35శాతం రిజర్వేషన్లు కల్పించాలి,2018 లో సవరించిన చట్ట ప్రకారం కాకుండా పాత పద్ధతిలో పూర్తి అధికారం సర్పంచ్లకి కేటాయించాలి. జాయింట్ చెక్ పవర్ చెక్ పవర్ పేరుతో సర్పంచులు నానా ఇబ్బందులు పడ్డారు. సర్పంచ్లకు పూర్తి అధికారం ఇస్తేనే గ్రామ అభివృద్ధి జరుగుతుంది, గ్రామ పంచాయతి నిధులను ఫ్రీజింగ్ చేయరాదు. అధికారుల పెత్తనం ఉండరాదు.గ్రామ పంచాయతిలకు ప్రజా ప్రతినిధులు లేక సమస్యలు పెరిగిపోతున్నాయి. త్వరగా ఎన్నికలు జరపాలి.

ఖరీదైన విద్య, వైద్యం, న్యాయం



- మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచిలి శివాజీ

నవతెలంగాణ-కోదాదరూరల్

ప్రస్తుతం విద్య వైద్యం న్యాయం చాలా కాస్ట్లీ అయినవని మాజీ రాజ్యసభ సభ్యులు ఎలమంచిలి శివాజీ అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మెన్ పాండురంగా రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు విద్య వైద్యం న్యాయం పేదలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలి అన్నారు. మోడీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాడని ప్రజలు అనుకుంటున్నారు కానీ ఏమీ మార్చలేడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది అన్న ప్రశ్నకు ప్రస్తుతం ఏమి చెప్పలేమని దాటా వేశారు. 20 సంవత్సరాలుగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. ప్రభుత్వాలు ఉచితాలు తగ్గించాలి అని, పేద ప్రజలకు విద్యా వైద్యం న్యాయం అందేలా చూడాలి అని అవి అందించే ప్రభుత్వాలకు మనుగడ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, అడ్వకేట్ మేకల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన నారిమళ్ళ నాగార్జున అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను గురువారం ప్రముఖ వ్యాపారవేత, సంఘసంస్కర్త, బిఆర్ఎస్ నాయకుడు వరికుప్పల వెంకట్ రాములు (వివిఆర్) పరామర్శించి, సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాగార్జున కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామమన్నారు. పరామర్శించిన వారిలో శేఖర్, కొండలు ఇరగోటి శివ, కుర్మెటి ప్రశాంత్, వరికుప్పల రాజశేఖర్, మర్ల జంగయ్య, వరికుప్పల రమేష్,ఈద కిష్టపర్, ఎస్ కె జానీ, వరికుప్పల ఆంజనేయులు, నారిమళ్ల సుందరయ్య, వరికుప్పల శివ, నారిమళ్ల కిష్టమ్మ తదితరులు ఉన్నారు.



మురుగు కాలువ శుభ్రం చేయరా సారూ..

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ఎస్సీ కాలనీలో సర్పంచ్ల పదవి కాలం ముగిసిన తర్వాత, ప్రత్యేక అధికారుల పరిపాలన వచ్చిన తర్వాత పారిశుధ్యం పడకేసిందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక అధికారులు ఎప్పుడొస్తారు ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి నెలకొంది అని గ్రామస్తులు అంటున్నారు. నెలకొకసారి గ్రామపంచాయతీ కార్మికులు వచ్చి 10 వార్డులలో శుభ్రం చేయాలంటే ఎక్కడో ఒక దగ్గర శుభ్రం చేసి, మిగిలిన కాల్వలో శుభ్రం చేయట్లేదని, మురుగునీరు పోవడానికి కాల్వలు మట్టితో కూడిపోయాయని, దీంతో మురుగునీరు మళ్ళీ పడి దుర్వాసన వస్తుందని,దోమల వల్ల మలేరియా వచ్చే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

మూడు నెలల నుండి కాలువలు శుభ్రం చేయడం లేదు

కంబాలపల్లి బిక్కయ్య

మూడు నెలల నుండి మురుగు కాలువలు శుభ్రం చేయటం లేదని, ఎన్నో మార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టిన పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. ఇప్పటికైనా అధికారులైనా ప్రజాప్రతినిధి పట్టించుకోని మురుగు కాలువలు శుభ్రం చేయాలి.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్

ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి బొల్లం మల్లయ్య యాదవ్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులను చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను యువతలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ అభ్యర్థి పోరాడుతారన్నారు. యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందన్నారు. నమోదైన పట్టభద్రులను ఇంటింటికి తిరిగి కలిసి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ బాధ్యులు, అన్ని స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి మొలకెత్తుతుందని దానికి కారణం ప్రభుత్వం ధాన్యం కొనుగోలును నిర్లక్ష్యం చేయడం వల్లనే జరిగిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అన్నారు. బుధవారం పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వారు మాట్లాడుతూ 30శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు జరిగిందని ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం చాలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వాతావరణం వర్షాలు రావడం వల్ల ఇప్పటికే ధాన్యం అంత తడిసి మొలకెత్తి రైతులునష్టపోయిందని అయినా కూడా సంబంధిత అధికారులు ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు దేశంలో నత్త నడక వహిస్తూ రైతుల నష్టపోతుంటే కూడా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయలేకపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు ప్రభుత్వ స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొరుగోలను వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఉండి ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి మంచాల మధు మండల నాయకులు కలుకూరి బిక్షపతి నాయకులు గూని మల్లేష్ బిక్షపతి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్తీమద్యం సేవించి వ్యక్తి మృతి !

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మద్యం సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలేరు మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు పట్టణం మధిర గ్రామం, రామసముద్రంకు చెందిన కృష్ణ(42), వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పట్టణంలోని ఓ మద్యం దుకాణంలో ప్రతి రోజు మద్యాన్ని కొనుగోలు చేసేవాడు. ఈ క్రమంలోనే పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలోని ఓ బెల్ట్ షాపులో మద్యం కొనుగోలు చేసి ఈనెల 14న మంగళవారం సాయంత్రం తన తండ్రి లక్కాకుల సత్తయ్యతో కలసి రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో క్వార్టర్ సీసాను ఓపెన్ చేసి తండ్రీ కొడుకులు కలసి మద్యం సేవిస్తూ ఉండగా సత్తయ్య గొంతు మండడంతో నోట్లో ఉన్న మద్యాన్ని ఉమ్మి వేశాడని, కృష్ణ అలాగే మద్యం సేవించాడని తెలియజేశారు. కృష్ణకు వెంటనే గొంతులో తీవ్రమైన మంట కలిగి, గొంతుభాగం వాపు వచ్చిందని, దీంతో ఊపిరి తీసుకునేందుకు ఇబ్బంది పడుతుడంతో అదే రోజు రాత్రి, ఆలేరులోని పీహెచ్సి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాథమిక వైద్యం చేయించి, పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో జనగామ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన, అత్యవసర చికిత్స కోసం అదే రాత్రి వరంగల్ ఎంజీఎం ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు. మృతుడి భార్య నాగరాణి తన భర్త కల్తీ మద్యం తాగడం ద్వారానే చనిపోయాడని తనకు తగిన విధంగా ప్రభుత్వం నుండి న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతికి కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి భార్య నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి వెంకట శ్రీను విలేకరులకు తెలిపారు.

'బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించండి'

నవతెలంగాణ-తుంగతుర్తి



ఈ నెల 27న జరిగే పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని,చెప్పిన ఏ ఒక్క మాటను అమలు చేయలేదన్నారు.ఉద్యోగక్యాలెండర్,నిరుద్యోగ భృతి, రుణమాఫీ అమలు చేయడం లేదన్నారు.అందుకే విజ్ఞులైన పట్టభద్రులైన విద్యావంతులైన ఓటర్లు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.అదేవిధంగా ఈ నెల 19న తిరుమలగిరి లోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో జరుగు శాసనమండలి ఉపఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించడం జరుగుతుందని ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్, రజాక్, విష్ణువర్ధన్‌రెడ్డి, గుడిపాటి వీరయ్య,గోపగాని శ్రీనివాస్,మల్లేశ్,వెంకన్న, వెంకట్ నర్సు తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ కులాలకు ధిక్కారస్వరం మారోజు వీరన్న

నవతెలంగాణ-తుంగతుర్తి



కుల-వర్గ,మత,తెగ,లింగ ప్రాంతాల ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్మించి,దళిత బహుజన ప్రజారాజ్య నిర్మాణం కోసం,అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు మారోజు వీరన్న అని సీపీయూ ఎస్ ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కరివిరాల కొత్తగూడెం గ్రామంలో సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మిట్టపల్లి లింగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన వీరన్న వర్ధంతి కార్యక్రమానికి హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వీరన్న భార్య చైతన్యక్క,కూతురు దిశతో కలిసి కరపత్రం విడుదల చేశారు. అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించి మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాట కేంద్రమైన కరివిరాల కొత్తగూడ గ్రామంలో పుట్టిన మారోజు వీరన్న జార్జ్ జంపాల ఆధ్వర్యంలో రూపొందుకున్న పీడీఎస్‌యూకు దీర్ఘకాలం విప్లవ విద్యార్థి నాయకుడిగా పని చేశాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సహాయ కార్యదర్శి మిద్దె రాములు,నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్,భూపాలపల్లి జిల్లా కార్యదర్శి గడ్డం శరత్,వరంగల్ జిల్లా కార్యదర్శి దామెర మొగిలి,హనుమకొండ జిల్లా కార్యదర్శి పిట్టల రాజమౌళి,ఉమ్మడి వరంగల్ జిల్లా కూలి రైతు సంఘం కన్వీనర్ మాచర్ల శ్రీనివాస్,మహబూబాద్ జిల్లా కార్యదర్శి మట్టపల్లి యాదన్న,ఎర్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత బస్సు రవాణా అమలు చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

వికలాంగులకు ఇస్తానన్న ఉచిత బస్సు రవాణా అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వికలాంగుల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించిన విధంగా వికలాంగులకు కూడా కల్పిస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. వికలాంగులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అభయస్తం పథకం కింద పెట్టిన ఆరు పథకాలలో ఒకటి అయిన వికలాంగుల ఉచిత రవాణా సౌకర్యాన్ని వెంటనే అమలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మే17. 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని పోతునూరు గ్రామానికి చెందిన మదర్ డెయిరీ సభ్యులు పెండ్యాల నరసింహారావు ఇటీవల గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. మృతుడు మదర్ డెయిరీలోసభ్యుడుగా ఉండడంతో గురువారం అతడి కుటుంబ సభ్యులకు పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో పోతునూరు మదర్ డైరీ చైర్మన్ రేపాకుల బక్కయ్య, హాలియా సొసైటీ మేనేజర్ సత్యం, సూపర్వైజర్ బాలయ్య,డైరెక్టర్ ఎరకల గోపయ్య, ఎలిజాల వెంకటయ్య,ముత్యాలు, నాగరాజు, ఎలిజాల సత్తయ్య, ఎలిజాల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పదవ తరగతి 2023-24 విద్యా సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించిన ఆలేరు పట్టణంలోని ఏకశిల విద్యార్థులను గురువారం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి విద్యార్థులను సత్కరించారు. అభినందించారు. రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించేలా విద్యార్థులను పాఠశాల సెక్రటరీ సి ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిర, డైరెక్టర్ సాయి కేతన్ రెడ్డిలను అభినందించారు.

ఇకపై అంగన్వాడీల రిటైర్మెంట్!

- కసరత్తు చేస్తున్న ప్రభుత్వం
- వివరాలు సేకరించే పనిలో నిమగ్నం
- జిల్లాలో 65ఏండ్లు దాటినవారు 276 మంది
- ఉద్యోగ విరమణతో మరిన్ని ఖాళీలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగ విరమణ కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 65 ఏళ్ల పైబడిన వారి వివరాలను సేకరిస్తుంది. అయితే గత నెల 30న వారు ఉద్యోగ విరమణ చేస్తారని ఆ శాఖ నిర్ణయించినప్పటికీ ఎన్నికల నేపథ్యం లో దీన్ని పొడిగించింది. ఈ నెల చివరి వరకు, వచ్చే నెలలోనైనా వీరి ఉద్యోగ విరమణ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో చాలా మంది అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు రిటైర్మెంట్ కానున్నారు. వయస్సు పైబడడంతో వీరు విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లబ్దిదారులకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేక పోతున్నట్లు తెలుస్తోంది. వయస్సు పైబడిన టీచర్లు, ఆయాల కుటుంబీకులు కొన్నిచోట్ల విధులు నిర్వహిస్తుండ గా, ఇంకొంత మంది వేరే వారితో ఆ పనులు చేయిస్తున్నారు. కొన్నేళ్లుగా అంగన్వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియ జరగడం లేదు. దీంతో ఖాళీలతో లబ్ధి దారులు అవస్థలు పడుతున్నారు. వీరు రిటైర్మెంట్ అయితే మరికొన్ని పోస్టులు ఖాళీ కానున్నాయి.

వివరాల సేకరణలో..

అంగన్వాడీల రిటైర్మెంట్ ప్రక్రియకు సంబంధించి ఆ శాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టుల పరిధిలో ఎంత మంది ఏ వయస్సు వారు ఉన్నారు.. పుట్టిన తేదీ తదితర వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. అయితే జిల్లాలో 65 ఏళ్ల పైబడిన అంగన్వాడీ టీచర్లు 53, ఆయాలు 223 మంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీరితో పాటు పుట్టిన తేదీ లేని వారిని ప్రభుత్వ ఆస్పత్రికి వయస్సు నిర్ధారణ కోసం పంపనున్నారు. మొత్తం దాదాపు 276 కు పైగా టీచర్లు, ఆయాలు రిటైర్మెంట్ అయ్యే అవకాశం ఉంది. గత ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును మూడేళ్లకు పెంచిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నుంచి రిటైర్ అవుతున్నారు. ఇందు లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలను కూడా రిటై ర్మెంట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

బెన్ఫిట్ల పై అనాసక్తి..

రిటైర్మెంట్ పొందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ప్రభుత్వం నుంచి వచ్చే సాయం సరిగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం నామమాత్రంగా ప్యాకేజీ ఇస్తుందని చెబుతున్నారు. అంగన్వాడీ టీచర్ కు రూ.2లక్షలు, ఆయాకు రూ.1లక్ష ఇవ్వాలన్న డిమాండ్ ఉండగా, టీచర్ కు రూ.1లక్ష, ఆయాకు రూ.50వేల వరకు ఇచ్చేలా ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు సమాచారం. రిటైర్మెంట్ అయిన తర్వాత ఆసరా పింఛన్ కూడా ఇవ్వాలని పేర్కొంటున్నారు. దీనిపై ఇంకా పూర్తిగా నిర్ధారణ రాకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారు.

పెరగనున్న ఖాళీలు..

జిల్లాలో ఐసీడీఎస్ పరిధిలో 9 ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో 2093 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు చిన్నారులు 44320 మంది, మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు 23908 ఉన్నారు. మొత్తం 68228 మంది చిన్నారులు, 9308 వేల మంది గర్భిణీలు, 8454 మంది బాలింతలు ఉన్నారు. వీరందరికి ప్రతిరోజు ఆరోగ్యలక్ష్మి ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నారు. ఇప్పటికే ఖాళీలతో లబ్ది లబ్దిదారులకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. జిల్లాలో 82 మంది టీచర్లు, 350 మంది ఆయాలఖాళీలు ఉన్నాయి.కొన్ని కేం ద్రాల్లో టీచర్లు ఉంటే ఆయాలు లేరు.. మరికొన్ని కేంద్రాల్లో టీచర్లు లేకుండా ఆయాలే సెంటర్లు నడు పుతున్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు ఉద్యోగ విరమణ ప్రకటిస్తే జిల్లాలో మరిన్ని ఖాళీలు ఏర్పడనున్నాయి. అయితే వీరి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఖాళీలు భర్తీ చేస్తే నిరుద్యోగులకు మేలు చేకూరనుంది.

ఎన్నికల కోడ్ అయిపోగానే...

సక్కుబాయి (ఐసిడిఎస్ పిడి నల్లగొండ)

65 ఏళ్ల పైబడిన అంగన్వాడీ టీచర్లు, ఆయాల వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం. ఎన్నికల కోడ్ అయిపోగానే ప్రభుత్వం నుండి వారికి బెనిఫిట్స్ అందుతాయి. స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్, అంతేకాకుండా ఫీల్డ్ లో చూసినప్పుడు నడవలేని స్థితిలో ఉన్న వారిని చూసి నిర్ధారిస్తున్నాం. పుట్టిన తేదీ సరిచేయాలని సిడిపిఓ ల నుండి ఏలాంటి సమాచారం రాలేదు. ఒకవేళ వయస్సు నిర్ధారణ చేయాల్సి వస్తే ప్రభుత్వ ఆసుపత్రికి పంపేలా చర్యలు చేపడతాం.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్



నవతెలంగాణ-భువనగిరి

ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేష్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి బూడిది బిక్షమయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో, ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల ఆవరణలో, భువనగిరి చెరువు కట్టపైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌తో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మార్నింగ్ వాకర్స్ కలిసి ఓటు వేయాలని కోరారు. అనంతరం విద్యాలయాల మేనేజ్మెంట్ అధ్యాపకులను భువనగిరి లాయర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, కూతాడి సురేష్ పాల్గొన్నారు.

తూప్రాన్ పేట్ జాతీయ రహదారిపై బైక్ దగ్ధం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై బైక్ దగ్ధమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. విజయవాడ నుండి హైదరాబాద్‌కు బైక్‌పై వెళుతున్న ప్రయాణికుడు తూప్రాన్ పేట వద్ద లారీ కంటైనర్‌ను ఓవర్ టేక్ చేయడంతో బైక్ లారీకి తగలడంతో మంటలు రావడంతో బైకు దగ్ధమైంది. బైక్‌పై వెళుతున్న వ్యక్తికి గాయాలు కావడంతో పోలీసులు చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తూప్రాన్ పేట వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో, సిగ్నల్స్ స్టాప్ష లేకపోవడంతో ఇక్కడ తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికి దాదాపు ఈ రోడ్డుపై వద్ద వందల రోడ్డు ప్రమాదాలు జరిగి ఉంటాయని ఎందరో మంది చనిపోయి ఉంటారని గ్రామస్తులు ఊపిరిని గుప్పెట్లో పెట్టుకుని జీవిస్తున్నారు. ఇక్కడ రోడ్డు దాటి అవతలికి పోవాలంటే ప్రాణాన్ని అరచేతిలో అడ్డం పెట్టుకొని రోడ్డు దాటావలసి వస్తున్నది. ప్రభుత్వం గానీ జీఎంఆర్ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు చేపట్టి వెంటనే ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని తూప్రాన్ పేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఇండ్ల మధ్యలో రైస్ మిల్లు నిర్మాణాన్ని నిలిపివేయాలి

- తహశీల్దార్, ఎంపీడీఓలకు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-చిలుకూరు

ఇండ్ల మధ్యలో నిర్మిస్తున్న రైస్‌మిల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆ ప్రదేశంలో ఉన్న చుట్టు పక్కల గ్రామస్తులు పలువురు గురువారం తహశీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీవో గిరిబాబులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఇండ్ల మధ్యలో రైస్ మిల్లు నిర్మాణం చేయడం వలన దుమ్ము ధూళి పొగ పొట్టు తమకు అనారోగ్య సమస్యలు వస్తాయని చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు విచారణ చేసి రైస్ మిల్లు నిర్మాణాత్మక పనులను నిలిపివేయాలని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆర్డీవో గ్రామపంచాయతీకి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలబోయిన వెంకటి ఎరగాని సైదులు ఎరగని నాగయ్య మేకపోతుల శ్రీను పవను రాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బల్లూరి దుర్గయ్య

నవతెలంగాణ-చింతలపాలెం


అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బల్గూరి దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని రేపల్లె గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడారు. విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, జీవితాంతం అధ్యయనాన్ని కొనసాగించి భారతదేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించి దళిత, బడుగు, బలహీన వర్గాల అందరి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని తెలిపారు. ఈ దేశంలోని నిన్న వర్గాల అభివృద్ధి కోసం తన కడుపున పుట్టిన కుమారులు చనిపోయినప్పటికీ విద్యను కొనసాగించి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ సమానత్వంతో స్వేచ్ఛగా జీవించే విధంగా అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారు. కావున ఆ మహనీయుని రచనలను అధ్యయనం చేసి ఆయన ఆశయాలను కొనసాగించాల్సిందిగా యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రభాకర్ రావు, కోటా స్టాలిన్, గంధం బుచ్చారావు, ఏలేటి నరసింహారావు, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఏలేటి బ్రహ్మం, బొంగరాల వెంకటేశ్వర్లు, కడెం బాబురావు, బెక్కం. ఆదామ్, చెడపంగు గోవింద్, ఏలేటి సురేష్, కటికల రామస్వామి, ఏలేటి వెంకటేశ్వర్లు, కటికల నాగేశ్వరావు, కటికల వెంకటేశ్వర్లు, ఏలేటి పుల్లారావు కటికల చిన్న గురవయ్య కటికల పెద్ద గురవయ్య కడెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మడిగెల నిర్మాణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని మెయిన్ రోడ్‌పై గల మున్సిపాలిటీ మడిగలను కులగొట్టి దాదాపుగా 18 నెలలు కావస్తున్నదని, ఇంతవరకు తిరిగి నిర్మాణం చేపట్టకపోవడం శోచనీయమని ఆ స్థలంలో మడిగలను వెంటనే నిర్మించాలని ఆలేరు అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాడిగెలు నిర్మించినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించ బడతాయని చెప్పారు. మున్సిపాలిటీకి కిరాయిల ద్వారా ఆదాయం లభిస్తుందని చెప్పారు. అలాగే కొలనుపాక రోడ్డుపై గల పాత మున్సిపాలిటీ కార్యాలయానికి శంకుస్థాపన చేసి 18 నెలలు కావస్తున్నదనీ, ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని, ఈ రెండు నిర్మాణాలు తొలగించి 18 నెలలైపోయిందన్నారు. మున్సిపల్ చైర్మన్, అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నామన్నారు. సమస్యలపై వెంటనే మున్సిపల్ చైర్మెన్ సంబంధిత అధికారులు స్పందించి, నిర్మాణ పనులు చేపట్టాలని లేనిపక్షంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఉపాధి పనులను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని ముత్యాలమ్మ చెరువులో జరుగుచున్న ఉపాధి హామీ పనులను అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రియాంక గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్లను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. వేతనాలు, పని ప్రదేశం వద్ద సౌకర్యాల గురించి మాట్లాడారు. కూలీలకు కూలి ఎంత వస్తుందని తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు పనిచేసినట్లైతే పూర్తి వేజ్ (కూలి) పొందవచ్చని, ప్రతి ఉపాధి హామీ వేజ్ సీకర్ కూడా ఆ విధంగా పనిచేస్తే వారికి పూర్తి వేతనం అందుతుందని సూచించారు. పని ప్రదేశంలో మస్టర్ రోల్ ప్రకారం కూలీల హాజరు, పని వద్ద సౌకర్యాలను పరిశీలించారు. గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉపాధిహామీ కూలీల శాతం పెరిగేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ పీడీ మధుసూదన్ రాజు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపివో నరేష్, ఏపీవో రవి, ఈసి ఏకస్వామి, టిఎ మహేష్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

గుడిసెలను తొలగించడం అన్యాయం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడం అన్యాయమని భాదితులు ఆవేదన వ్యక్తంచేశారు.గురువారం స్థానిక పుల్లారెడ్డి చెరువు వద్ద వారు విలేకరులతో మాట్లాడారు.పట్టణంలోని 20వ వార్డు జమ్మిగడ్డ లోని పుల్లారెడ్డి చెరువు శిఖం భూమి లో గత కొన్ని యేండ్లుగా ఇండ్ల కోసం పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆరోపించారు.తాము ఊరుకి వెళ్ళింది చూసి అధికారులు గుడిసెలను తొలగించారని పేర్కొన్నారు. కూలినాలి చేసుకొని బతుకులు గడుపుతున్న బైండ్ల కులస్తులమైన తాము వేల డబ్బులతో పుల్లారెడ్డి చెరువు శిఖం భూమిలో నిర్మాణం చేసుకున్న గుడిసెలను చెప్పకుండా నేలమట్టం చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కిరాయి ఇండ్లలో ఉండలేని పరిస్థితిలో 15 కుటుంబాలమైన తాము మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వద్దకు కూడా వెళ్లి మొర పెట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి తాము వేసుకునే గుడిసెలకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు రవి, నాగరాజు, శివ, వెంకన్న, జనార్దన్, రాము, అఖిల్, కీర్తి, జ్యోతి, విజయలక్ష్మి, నాగమణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పాత ఇనుప సామాన్ ఆటో బోల్తా -వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

మండలంలోని కొలనుపాక గ్రామంలో గురువారం స్టబ్ స్టేషన్ వద్ద ప్లాస్టిక్ సీసల ఆటో బోల్తా పడగా ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రమాద స్థలానికి చేరుకొని, గుర్తు తెలియని వ్యక్తి ని 108 డయల్ చేసి చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాద ఘటణపై ఎస్ఐని అడగగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పాడు.



ఘనంగా మేడే ఉత్సవాలు

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చండూర్ సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం మేడే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్ ఇన్ స్పెక్టర్ యాదగిరి జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ఈ సమావేశంలో 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటయ్య మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీల తో సంబంధం లేకుండా నిరంతరం విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ దే అన్నారు. అలాగే సంస్థలో విద్యుత్ కార్మికులు నిరంతరం కష్టపడి 24 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ ల వారీగా ప్రమోషన్లు కల్పించాలని,విద్యుత్ సంస్థలో ఇప్పటివరకు కార్మికులకు పదోన్నతులను ఇవ్వలేదని వాటిని సమీక్షించి తక్షణమే పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరిగి లైన్ మెన్ లపై అధిక పని భారం పడుతుందని క్షేత్రస్థాయిలో జూనియర్ లైన్మెన్ ల పోస్టులు భర్తీ చేసి పని భారం తగ్గించాలని, కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అదనపు కార్యదర్శి టి.శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు రాంబాబు, డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్.బాలు నాయక్, డిస్కం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ముత్తయ్య, డివిజన్ కోశాధికారి యం. డి.షరీఫ్ పాష,చండూర్ సెక్షన్ లీడర్ షజ్జు పాష ,ముత్యంరెడ్డి, మనోహర్ రెడ్డి, చంద్రమౌళి, వెంకన్న, సైదులు, కుమార్ ,గిరి, యాదయ్య,పరమేష్ , నర్సింహ, శంకర్,కృష్ణ, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో 2,290 పట్టభద్రుల ఓట్లు

నవతెలంగాణ -నేరేడుచర్ల

ఈనెల 27న జరగనున్న నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నేరేడుచర్ల మండలం, పట్టణంలో 2290 ఓట్లు నమోదైనట్లు నేరేడుచర్ల తాహసిల్దార్ సురగి సైదులు గౌడ్ గురువారం తెలిపారు, 14 91 పురుషులు, 799 మహిళా ఓట్లు నమోదు అయినట్లు, ఈ ఎన్నికకు నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తాహసిల్దార్ పేర్కొన్నారు.

డెంగ్యూ వ్యాధిని తరిమికొడదాం

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోట చలం



నవతెలంగాణ-సూర్యాపేట

డెంగ్యూ వ్యాధిని తరిమికొడదామని, వ్యాధికి కారణమైన ఎడిస్ దోమ వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా గురువారం పాత డిఎంహెచ్ వొ కార్యాలయం వద్ద ఎఎన్ ఎమ్ లతో కలిసి అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి శు క్రవారం డ్రై డేగా పాటించాలని, ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, దోమలు నిల్వ వుండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పాత కూలర్లు, టైర్లు, ఖాళీ సీసాలలో దోమలు చేరుతాయని కాబట్టి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు.ఎడిస్ దోమ పగటిపూట కుడుతుందని, దోమ కుట్టడం వలన అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం, తలనొప్పి, కండరాల నొప్పి వస్తుందని పేర్కొన్నారు. వ్యాధి సోకిన వారిని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ నాజియ ,కీటక జనిత వ్యాధుల నివారణ విభాగం, డెమొ అంజయ్య, ఎఎమ్ వొ మోతీలాల్, శాబుద్దీన్, నర్సయ్య శ్రీనివాస రాజు, ఎఎన్ ఎమ్ లు పాల్గొన్నారు.

చివ్వేంల : మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ,అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ గోపి భవాని, డాక్టర్ అన్నం లిఖిత్ మాట్లాడుతూ ఇండ్లల్లోని చిన్న కంటైనర్లలో పెరిగే హానికరమైన ఈడీస్ ఈజిప్టి (పులి) దోమ ద్వారా డెంగ్యూ వైరస్ వ్యాప్తి చెందుతుందని చెప్పారు. జ్వరం, తలనొప్పి, కండరాలు మరియు నొప్పికీళ్ల నొప్పి, దద్దు, వికారం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ యాదగిరి, సూపర్ వైజర్ సిరోమణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఇజాప్టై (టైగర్)దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా (తొక పురుగులు) లేకుండా చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమినర్ రామ దుర్గ రెడ్డి, సిహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు సమత రాణి, శిరీష లలిత, నర్సింహా రెడ్డి, విజయ్ కుమార్,రమాదేవి, ఖదీర్,వార్డ్ ఆఫీసర్లు,ఆరోగ్య సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోతె : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు నామవరం ఉపకేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ డే గురించి ప్రజలకు ర్యాలీ నిర్వహించారు గురువారం వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రజలతో సమాజంలో మమేకమై డెంగ్యూ వ్యాధి నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు ఆశ కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ వలన వ్యాప్తి చెందుతుందన్నారు ప్రజలు నీళ్లు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం సూపర్వైజర్ కమలమ్మ ఆరోగ్య సిబ్బంది నాగమణి శ్రీదేవి విజయ శ్రీ అలివేలి ఆశలు జానకమ్మ ఆశ బేగం లింగమ్మ పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలి

- నల్లగొండ మాజీ ఎమ్మెల్యేకంచర్ల భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుముల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించు కోవాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు. ఈనెల 27వ తేదీ.. జరుగనున్న వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని వీటి కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక రెండుసార్లు ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచారని తెలిపారు.ఈ గెలుపుతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మరింత ఉత్సాహంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేస్తారని, అందుకే ఈ ఎన్నికలను సవాలుగా స్వీకరించి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ను వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించాలని కోరారు. నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాకేష్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, నల్గొండ మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి,నారబోయిన బిక్షం, కాంచనపల్లి రవీందర్ రావు,కొండూరు సత్యనారాయణ, కౌన్సిలర్లు మారగొని గణేష్ వట్టిపల్లి శ్రీనివాస్,సయ్యద్ జాఫర్, సింగిల్ విండో వైస్ చైర్మన్లు, కందుల లక్ష్మయ్య,తవిటి కృష్ణ, మండల పార్టీ కార్యదర్శులు వనపర్తి నాగేశ్వరరావు, వనపర్తి నాగేశ్వరరావు, యాట జయప్రద రెడ్డి, వార్డు ఇన్చార్జులు.. మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సబ్సిడీ పైన జీలుగ విత్తనాలు అందజేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము రైతులకు సబ్సిడీ పైన పచ్చి రొట్టెలు అందజేయుచున్నదని, తొలకరి వర్షాలు పడిన వెంటనే వరి వేసుకునే నెలలో రెండున్నర ఎకరాలకు 30 కిలోల చొప్పున ఎకరానికి 12 కిలోలు విత్తనాలు నేలలో వెదజల్లాలని, 25 నుండి 30 రోజులకు ఈ పంట పూతదశకు వస్తుందని, నాటు వేసుకునే ముందు ఈ పచ్చి రొట్ట పైరును భూమిలో కలియదునాలని, ఈ పచ్చి రొట్ట పైరు వేసుకోవడం వలన భూసారం బాగా పెరుగుతుందని, చవుడు నేలల్లో వేసినట్లయితే చౌడు తగ్గిపోతుందని, ఒక ఎకరానికి 10 టన్నుల పశువుల పెంట పోసినంత బలము భూమికి లభిస్తుందని తెలిపారు. జీలుగ - 30 కిలోల సంచికి ? 2790/- రూపాయలు. దీనిలో సబ్సిడీ ?1674 రైతు చెల్లించవలసింది ?రూ.1116, జనుము 40 కిలోల సంచి మొత్తం ధర ? 3620/- సబ్సిడీ? 2172 రైతు చెల్లించవలసింది ?1448 , పిలిపిసరా 20 కిలోల సంచి ?2710/- సబ్సిడీ ?1626 రైతు చెల్లించవలసింది ?1084 /-, ఈ విత్తనాలు జిల్లాలోని అన్ని కోఆపరేటివ్ సొసైటీలలో లభిస్తాయని, రైతులందరూ పచ్చిరొట్ట విత్తనములను తమ పొలాలలో వరి వేయి పొలంలో తప్పకుండా వేసుకోవాలని ప్రకటనలో కోరారు.